# రాజీవ్ విద్యామిషన్, ఆంధ్రప్రదేశ్
# సంగ్రహణాత్మక మదింపు / సమ్మేటివ్ అసెస్‌మెంట్ - I
# నమూనా ప్రశ్నపత్రం - తెలుగు - 2013 - 14

సమయం : $2^{1/2}$ గ॥

విద్యార్థి పేరు : ......................

తరగతి : 6వ తరగతి

క్రమ సంఖ్య : ......................

మార్కులు : 90

| సామర్థ్యం | వి.ప్ర- I | వి.ప్ర-II | వి.ప్ర- III | వి.ప్ర-IV | వి.ప్ర- V | వి.ప్ర-VI | మొత్తం మార్కులు |
|---|---|---|---|---|---|---|---|
| మార్కులు | | | | | | | |
| గ్రేడు | | | | | | | |

---

**I.** చదవడం - రాయడం: (20 మార్కులు)

(అ) కింది పేరాను చదివి, ప్రశ్నలకు సమాధానాలు రాయండి. 5 X 2= 10

అంతర్జాతీయ క్రికెట్ సమాఖ్య [ఐ.సి.సి], "ఒక రోజు అంతర్జాతీయస్థాయి క్రికెట్ ప్రపంచ కప్‌ను" 2011 సంవత్సరం ఫిబ్రవరి 18వ తేది నుండి ఏప్రిల్ 2వ తేది వరకు నిర్వహించింది. ఇందులో మొత్తం పదునాలుగు దేశాలు పాల్గొనగా, భారత్, శ్రీలంక, బంగ్లాదేశాలు ఆతిథ్యమిచ్చాయి. ఈ ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్ భారతదేశంలోని ముంబాయిలో గల "వాంఖడే స్టేడియం" లో జరిగింది. ఈ మ్యాచ్ లో భారత్, శ్రీలంక జట్లు తలపడగా, భారత్ విజేతగా నిల్చింది. "మేన్ ఆఫ్ ద సిరీస్" గా యువరాజ్ సింగ్ఎంపికయ్యాడు.

ప్రశ్నలు:

1. "ఒక రోజు అంతర్జాతీయ ప్రపంచ కప్ 2011" ఎప్పుడు జరిగింది? దాని ఆతిథ్య దేశాలు ఏవి?
2. ఫైనల్ మ్యాచ్ ఎక్కడ జరిగింది? విజేత ఎవరు?
3. "మేన్ ఆఫ్ ద సిరీస్" ఎవరికి లభించింది?
4. మీకు తెలిసిన క్రికెట్ ఆటగాళ్ళ పేర్లు రాయండి?
5. మీకు తెలిసిన కొన్ని ఆటల పేర్లు రాయండి. అందులో మీకు ఇష్టమైన ఆట ఏది?

**(ఆ) కింది పేరాను చదివి, ఐదు ప్రశ్నలు తయారు చేయండి. 5 X 1= 5**

ఒక శివరాత్రి నాడు శివుణ్ణి దర్శించడానికి జనం సముద్రంలాగా వచ్చారు. ధనవంతులు, భూస్వాములు డబ్బుసంచులు తెచ్చారు. దేవునికి లంచంగా అర్పించి తమ కోర్కెలు తీర్చమని మొక్కారు. కానీ గుడిగంటలు మోగలేదు. కోటీశ్వరులు గుడికి ప్రదక్షిణం చేశారు. వరహాలు స్వామిముందు గుమ్మరించారు. మంత్రులు మహా మంత్రులు, అధికారులు వజ్రాలు, వైఢూర్యాలు స్వామికి సమర్పించారు. కానీ గుడి గంటలలో కదలిక లేదు.

**(ఇ) కింది పద్యాన్ని చదివి, వరుస క్రమంలో రాయండి. (5 మార్కులు)**

జన వించుక లేని చోట జగడము చోటన్
తన వారు లేని చోటను
అనుమానమైన చోటను
మనుజునకు న్నిలువఁదగదు మహిలో సుమతీ!

## II. స్వీయరచన: (30 మార్కులు)

**(అ) కింది వ్యాస రూప ప్రశ్నలలో ఏవైనా రెండింటికి సమాధానాలు రాయండి. 2X10= 20**

1. 'స్నేహబంధం' కథను మీ సొంతమాటల్లో రాయండి.
2. 'జారిన గుండె' పాఠంలోని ముసలి తండ్రి కొడుకులు ఎలాంటి వారు? వాళ్ళను గురించి మీ అభిప్రాయం తెలపండి.
3. ఏదైనా ఒక ఆట గురించి, దాన్ని ఆడే విధానం గురించి మీ సొంతమాటల్లో రాయండి.
4. 'మోగిన గంటలు' గేయకథలోని భావాన్ని వివరించండి.

**(ఆ) కింది లఘు ప్రశ్నలలో ఏవైనా ఐదింటికి, సమాధానాలు రాయండి. 5X2=10**

1. మీ తల్లిదండ్రులకు మీరెలా సేవ చేయదలచారో రాయండి.
2. చెడ్డవాళ్ళతో స్నేహం వల్ల ఎలాంటి కష్టాలు నష్టాలు రావచ్చు?
3. గుడిగంటలు నిరంతరం మోగాలంటే ప్రజలు ఎలా మారాలి? ఏయేం జరగాలి?

4. మీకు తెలిసిన కొన్ని వార్తా పత్రికల పేర్లు రాయండి. అందులో ఏఏ రకాల వార్తలు ఉంటాయి?
5. అహంకారం వల్ల కలిగే అనర్థాలేమిటో రాయండి.
6. సామాజికస్పృహ అంటే ఏమిటో తెలపండి.

## III. సృజనాత్మకత : (20 మార్కులు)

**(అ) కింది ప్రశ్నలలో ఏవైనా రెండింటికి సమాధానం రాయండి** **2X10= 20**

1. కింది వాక్యాలు చదవండి. ఇలాంటి భావం వచ్చే మరికొన్ని వాక్యాలు చేర్చి గేయం రాయండి.

భాషలు వేరైనా భావమొక్కటే
కులమతాలు వేరైనా ________________
మనుషులు వేరైనా ________________
పువ్వులు వేరైనా ________________
పూజలు వేరైనా ________________

2. 'మణి పూసలు' పాఠంలోని పద్యాలు ఆధారంగా నీతివాక్యాలు రాయండి.
3. "మానవ సేవే మాధవ సేవ" అన్న అంశం మీద కథను రాయండి.

## IV. పదజాలం / వ్యాకరణాంశాలు (20 మార్కులు)

**1) కింది ప్రశ్నలకు అడిగిన విధంగా సమాధానాలు రాయండి**

(అ) కింది పదాలకు అర్థాలు రాసి, వాటితో సొంతవాక్యాలు రాయండి. **2X1= 2**

1. పతాకం =
2. వసుధ =

**(ఆ) కింది ప్రకృతి పదాలను, వికృతి పదాలతో జతపరచి, రాయండి.** **2X1= 2**

1. కీర్తి ( ) అ) నెయ్యం
2. స్నేహం ( ) ఆ) సత్తి
ఇ) కీరితి

**(ఇ) కింది వాక్యాలను వ్యతిరేక వాక్యాలుగా మార్చి, రాయండి.** **2X1= 2**

1. వర్షాలు పడినందుకు రైతులు సంతోషించారు.
2. తన కోపమే తనకు శత్రువు.

(ఈ) కింది పదాలలో భిన్నంగా ఉన్న పదాన్ని గుర్తించి రాయండి. **2X1= 2**

1. బ్యాటు, బంతి, వికెట్లు, పుస్తకం
2. బస్సు, టికెట్, ప్రయాణం, సింహం

**(ఆ) కింది పదాలను ఒకే వాక్యంలో వచ్చేటట్లు రాయండి. 2X1= 2**

1. ధనికులు - పేదలు
2. శాంతి - కాంతి

**2) కింది ప్రశ్నలకు అడిగిన విధంగా సమాధానాలు రాయండి.**

(అ) కింది పదాలలో అచ్చు అక్షరాలను గుర్తించి, రాయండి. 2 X1= 2

1. అరక, ఊయల, ఓడ, ఆవు, ఈగ.
2. ఎలుక, మడక, ఊడత, ఏనుగు, ఔటు.

(ఆ) కింది వాక్యాలలో క్రియలను గుర్తించి, రాయండి. 2 X1= 2

1. సిద్ధార్థ పాఠశాలకు వెళ్ళాడు.
2. కమల పుస్తకం చదివింది.

(ఇ) కింది పదాలను విడదీయండి. 2 X1= 2

1. ఒకప్పుడు =
2. జరగకేమి =

(ఈ) కింది వాక్యాలలో గీతగీసినవి, ఏ విభక్తులో రాయండి. 2 X1= 2

1. భారత్ ఆరు వికట్ల<u>తో</u> కప్ గెలిచింది.
2. అనారోగ్యం <u>వలన</u> అనేక ఇబ్బందులు ఎదురవుతాయి.

(ఉ) కింది వాక్యాలను ఒకే వాక్యంగా మార్చి రాయండి. 2 X1= 2

1. శ్రీకాంత్ అన్నం తిన్నాడు.
   శ్రీకాంత్ బడికి వచ్చాడు.
2. కమల తోటకు వెళ్ళింది.
   కమల పూలు తెచ్చింది.